



# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

అమరావతి, సంపుట(Vol): 5 సంచిక (Issue): 207. పేజీలు (Pages): 4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2

గురువారం, 11-01-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు - హుస్సేన్ ఖాన్, ఎడిటర్ రాజధాని

## ధరణీపై కమిటీ ఖరారు..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** తెలంగాణాలో పేద, మధ్యతరగతి భూములు( ధరణి పోర్టల్) తో మాయం అయ్యాయని కుప్పలతెప్పలుగా ప్రజావాణిలో దరఖాస్తులు వచ్చాయి. దీంతో సమస్యల పరిష్కారానికి సంబంధించిన విధివిధానాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల కమిటీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ధరణి సమస్యలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ సభ్యులుగా ఉన్నారు.

ఎన్నికల ముందే అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూమాత పోర్టల్‌ను తీసుకు వస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అధికారంలోకి రాగానే గ్యారెంటీల అమలు సహా ప్రాజెక్టులు, ధరణి వంటి కీలక అంశాలపై ఫోకస్ పెట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్య స్పందన రావడం.. కోటి పైగా ఫిర్యాదులు వెల్లువెత్తడం.. వాటిల్లో భూవివాదాలకు సంబంధించిన దరఖాస్తులే ఎక్కువగా ఉండడంతో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

ఓవైపు ప్రజాపాలనలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ.. మరోవైపు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపు కీలకమైన పనులను మొదలు పెట్టాలని అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సంకేతాలిచ్చారు. జనవరి 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తానని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ నియోజకవర్గానికి 10 కోట్ల స్పెషల్ డెవలెప్‌మెంట్ నిధులు కేటాయిస్తామన్నారు.

## లక్షద్వీప్‌లో రెండు టాటా బ్రాండెడ్ రిసార్ట్‌లు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మాల్దీవులతో పర్యటనతో లక్షద్వీప్ వార్తల్లో నిలిచింది. రానున్న కాలంలో లక్షద్వీప్ పర్యాటకానికి హాట్ స్పాట్‌గా మారనుంది. అటువంటి పరిస్థితిలో రతన్ టాటా ఈ ద్వీపానికి ప్రత్యేక బహుమతిని ఇస్తున్నట్లు ప్రకటించారు. గ్రూప్‌కు చెందిన ఇండియన్ హోటల్స్ కంపెనీ లక్షద్వీప్‌లో రెండు తాజ్-బ్రాండెడ్ రిసార్ట్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

ప్రాజెక్టులు 2026లో పూర్తవుతాయి. ఈ హోటళ్లను %×ఒజూ% అభివృద్ధి చేస్తుంది. విశేషమేమిటంటే, గత ఏడాది జనవరిలో టాటా గ్రూప్‌కు చెందిన ఇండియన్ హోటల్స్ కంపెనీ లక్షద్వీప్‌లో రెండు తాజ్-బ్రాండెడ్ రిసార్ట్‌లపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది. లక్షద్వీప్‌లోని సుహేలి, కద్మత్ దీవులలో ఈ హోటళ్లు తెరవబడతాయి.

ప్రధాని మోదీ దీవుల చిత్రాలను షేర్ చేసి వాటిని పర్యాటక కేంద్రంగా ప్రదర్శించిన తర్వాత లక్షద్వీప్ అకస్మాత్తుగా దృష్టిని ఆకర్షించింది. చాలా మంది భారతీయులు దీనిని మాల్దీవులతో పోల్చారు. దాని బీచ్‌లు మాల్దీవుల కంటే మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. అయితే, భారతీయుల మధ్య సంభాషణ త్వరలో లక్షద్వీప్‌లోని మౌలిక సదుపాయాలపైకి మళ్లింది. ఈ ద్వీపాల్లో పర్యాటకులకు వసతి కల్పించడానికి తగినంత హోటళ్ళు, రిసార్ట్‌లు ఉంటే వారి సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు.

### రెండు ప్రపంచ స్థాయి తాజ్ రిసార్ట్‌లు

అంతర్జాతీయ, జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తాయి. లక్షద్వీప్, 36 ద్వీపాల సమూహం, బంగారం, అగట్టి, కద్మత్, మినీకాయ్, కవరత్తి, సుహేలి వంటి అనేక ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలను కలిగి ఉంది. కద్మత్ భారతదేశంలోని అత్యంత అందమైన డైవింగ్ కేంద్రాలలో ఒకటిగా కూడా ఉద్భవించింది.

### హోటళ్లలో సౌకర్యాలు

సుహేలిలోని తాజ్ బీచ్‌లో 110 గదులతో 60 విల్లాలు, 50 వాటర్ విల్లాలు ఉంటాయని కంపెనీ తెలిపింది. కద్మత్‌లోని 110 గదుల తాజ్ హోటల్‌లో 75 బీచ్ విల్లాలు, 35 వాటర్ విల్లాలు ఉంటాయి. స్కూబా డైవింగ్, విండ్‌సర్ఫింగ్, స్నార్కెలింగ్, సర్ఫింగ్, వాటర్ స్కీయింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌కు ఇది స్వర్గధామం అని కంపెనీ తెలిపింది. జనవరి 4న తన ట్వీట్‌లో లక్షద్వీప్ అద్భుతమైన అందాలను చూసి తాను ఆశ్చర్యపోయానని ప్రధాని మోదీ అన్నారు. ప్రకృతి రమణీయతతో పాటు లక్షద్వీప్‌లోని ప్రశాంతత కూడా మంత్రముగ్ధులను చేస్తుందన్నారు.

## వరుసగా 8వ విడత..జగనన్న తోడు..

అమరావతి: ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరువ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ, వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లివిరిసేలా..

**చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం**

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, ఒక్కొక్కరికి రూ. 10,000, అంతకు పైగా%ొూ% 3,95,000 చిరు వ్యాపారులకు రూ. 417.94 కోట్ల వడ్డీలేని కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్మెంట్ కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే (11.01.2024) సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్లమీద వారిని నిలబెడుతూ.. ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 రుణం సున్నా వడ్డీకే అందిస్తూ, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించినవారికి ఆ రూ.10,000 కు అదనంగా ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం..

నేడు అందిస్తున్న వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్ధిదారులకు ఇప్పటివరకు మన ప్రభుత్వం తిరిగి చెల్లించిన వడ్డీ రూ.88.33 కోట్లు..

నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు.

సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరపున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.. లబ్దిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకోసారి నేరుగా ఆ లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్న జగనన్న ప్రభుత్వం..

**వీరందరికీ "జగనన్న తోడు.."**

10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు... తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు.. సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు..

గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు... చేనేత మరియు సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు..

**చిరువ్యాపారులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఏపీ..**

"జగనన్న తోడు" ద్వారా పూర్తి వడ్డీ రాయితీ (7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా "పీఎం స్వనిధి" ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తే, ఆంధ్రప్రదేశ్ లో ఏకంగా 16,73,576 మందికి "జగనన్న తోడు" ద్వారా వడ్డీ లేని రుణాలు.. దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద ఇప్పటివరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10,220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో "జగనన్న తోడు" ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు..

దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 138.49 కోట్లుగా ఉంటే "జగనన్న తోడు" ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ.88.33కోట్లు..


rajadhanivartalu.com
9440662699

BUY / SELL CAPITAL AMARAVATI LPS PLOTS 9440662699

WANTED NEWS CONTRIBUTORS FOR VASTITUDE MEDIA IN AP AND TS CALL US AT 9440662699


## జర్నలిస్టుల-ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

- రెండు, మూడు రోజుల్లో బడ్జెట్ విడుదలకు చర్యలు
- భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచన
- త్వరితగతిన జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు
- ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ
- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**రాజధాని వార్తలు, అమరావతి:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జర్నలిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ. రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్, 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ 6 జనవరి, 2024 నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు. జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు.

అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు. వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5 ,6 తేదీల్లోనే దాదాపు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా, 1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సంక్రాంతికోసం మరో ఐదు రైళ్లు

సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఇప్పటికే 32 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటికి అదనంగా మరో ఐదు రైళ్లను ప్రకటించారు. సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-కాకినాడ, కాకినాడ-తిరుపతి మధ్య ఈనెల 10, 11, 12, 13 తేదీల్లో ప్రయాణిస్తాయి. జనవరి 10న నెంబర్ 07065 సికింద్రాబాద్-తిరుపతి మధ్య ఉంటుంది. జనవరి 11న నెంబర్ 07066 సికింద్రాబాద్-కాకినాడ టౌన్ మధ్య ఉంటుంది. జనవరి 12న నెంబర్ 07250 సికింద్రాబాద్-కాకినాడ టౌన్ మధ్య ఉంటుంది. జనవరి 12న నెంబర్ 07067 కాకినాడ టౌన్-సికింద్రాబాద్ మధ్య ఉంటుంది. జనవరి 13న నెంబర్ 07249 కాకినాడ టౌన్-తిరుపతి మధ్య ఉంటుంది.




ఈ రైళ్లకు సంబంధించి టికెట్లు, టైమింగ్స్ వివరాలన్నీ %×=ఙఙ% సైట్‌లో లభిస్తాయి. అయితే ఈ ప్రత్యేక రైళ్లు ఎక్కాలంటే చాలా తలనొప్పిగా ఉంటోందని ప్రయాణికులు అంటున్నారు. స్పెషల్ ట్రైన్స్ పేరుతో ప్రతిరోజు నడిచే మెయిల్, ఎక్స్ ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లకన్నా చాలా ఎక్కువగా ఛార్జీలు వసూలు చేస్తున్నారని, అంతేకాకుండా ఈ రైళ్లు ప్రయాణం చేస్తున్న సమయంలో క్రాసింగ్ పేరుతో పక్కన పడేస్తున్నారని, ఇతర రైళ్లన్నీ వెళ్లిపోయిన తర్వాత వీటిని పంపిస్తున్నారని, అదనపు ఛార్జీలు వసూలుచేస్తూ ఇతర రైళ్లకన్నా ఎంతో సౌకర్యవంతంగా, ఎంతో తొందరగా గమ్యస్థానం చేరాలని, కానీ అందుకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి అటువంటిదేమీ జరగదని, సమయం ప్రకారమే నడిపిస్తామని అధికారులు చెబుతున్నారు.



# ప్రతి పేదవానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ప్రతి పేదవానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతోనే వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టామని కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీపాద యశోనాయక్ పేర్కొన్నారు.

బుధవారం జిల్లా పంచాయతీ అధికారి, కార్యక్రమం నోడల్ అధికారి నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోడూరు టిటిడి కళ్యాణ మండపం ప్రాంగణంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు.

తొలుత కేంద్ర మంత్రివర్యులు ఆ ప్రాంగణంలో డ్రోన్ ద్వారా పంట పొలాలకు మందులు వెదజల్లే ప్రక్రియను పరిశీలించారు. తదుపరి అక్కడే ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ, తపాలా, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమ, ఆధార్ కార్డు, ఉజ్వల యోజన, నెహ్రూ యువజన మై భారత వాలంటీర్ నమోదు ప్రదర్శనశాలలు సందర్శించారు.

తదుపరి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యాలు కూరగాయల ప్రదర్శన చక్రాన్ని మంత్రి పరిశీలించారు.

అనంతరం విద్యార్తినులు వందేమాతరం గీతాలాపన చేయగా మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తదనంతరం విద్యార్థినులు స్వాగత నృత్యం ప్రదర్శించారు.
నేలతల్లిని ఎలా సంరక్షించుకోవాలో సందేశమిచ్చే చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రాంగణమంతా ప్రజలతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రగతి పేద ప్రజల అభ్యున్నతి ద్వారానే సాధ్యపడుతుందన్నారు.
ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు
సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేద ప్రజలు అందరికీ తెలియజేసి ఎవరికైనా అందకుంటే వాటి లబ్ధి చేకూర్చడానికి భారత్ సంకల్ప యాత్రను ప్రభుత్వం చేపట్టిందన్నారు.
దేశంలో 80 కోట్ల మంది భారతీయులకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత బియ్యం అందించి ఆహార భద్రత హామీ కల్పించిందన్నారు.

అలాగే పేదవారు నివసించడానికి పి ఎం ఏ వై కింద 3 కోట్ల కుటుంబాలకు ఇల్లు నిర్మించి ఇచ్చామన్నారు.

జల జీవన్ మిషన్ కింద 12 కోట్ల కుటుంబాలకు స్వచ్ఛమైన నీరును అందించామని రాబోయే రోజుల్లో నూరు శాతం గ్రామాలకు నీరు అందిస్తామన్నారు.

జన్ధన్ యోజన కింద 50 కోట్ల మందికి సున్న నిల్వతో బ్యాంకు ఖాతాలను తెరిపించడం జరిగిందన్నారు. త్వరలో నూరు శాతానికి చేరబోతుందన్నారు.

పిఎం కిసాన్ సన్మాన్ ద్వారా 12 కోట్ల మంది రైతులకు సంవత్సరానికి 6 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తున్నామన్నారు.

ఆర్థికంగా పేదలైన వారికి ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ను కల్పించామన్నారు.

పీఎం స్వానిధి పథకం కింద 54 లక్షల మంది మధ్యతరగతి చిన్న తరహా వీధి వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించామన్నారు.

విశ్వకర్మ పథకం కింద 3 లక్షల వరకు వివిధ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా హామీ రహిత రుణాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు.
దీంతోపాటు భృతి సహిత నైపుణ్య శిక్షణ కోసం 15 వేల రూపాయల విలువైన పరికరాలు కూడా అందిస్తున్నామన్నారు

ఫసల్ బీమా యోజన కింద 0.25 శాతం కట్టించుకుని మిగతా సొమ్ము కేంద్ర ప్రభుత్వం భరించి కనీస మద్దతు ధర ఒకటిన్నర రెట్లు కల్పిస్తోందన్నారు.

తక్కువ వడ్డీకే కిసాన్ క్రెడిట్ కార్డుదారులకు రుణాల అవకాశం కల్పిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా పీఎం ఉజ్వల పథకం కింద 10 కోట్ల మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశామన్నారు.
మహిళలను గౌరవించి రక్షణ కల్పించడానికి 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చామన్నారు

పీఎం మాతృ వందనా పథకం కింద 3 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10 వ స్థానంలో ఉన్న మన దేశాన్ని 5వ స్థానానికి తీసుకొచ్చామని రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి అగ్రగామి దేశంగా నిలవడానికి అందరూ ముందుకు రావాలన్నారు.

నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక మన శక్తి సామర్థ్యాలను గుర్తించి ప్రపంచంలో ఎవరైనా మన దేశాన్ని సంప్రదిస్తున్నారన్నారు.

గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎక్కడ అవినీతి జరగలేదన్నారు.

. సంకల్ప యాత్ర జిల్లా ప్రభారి(ఇంచార్జ్) కేంద్ర ఐఏఎస్ అధికారి ఎం రామచంద్రుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం మేరకు 2047 సంవత్సరం నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా తయారు కావడానికి అందరూ సంకల్పంతో ముందడుగు వేయాలన్నారు

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న అనేక పథకాలను ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నదే సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.

అంతేకాకుండా గ్రామాల్లో గాని పట్టణాల్లో గాని కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంకా ఎవరికైనా పొందకుంటే వారికి లబ్ధి చేకూరేలా చేయాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు

ఇందుకోసం ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు అవి వారు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు.

మచిలీపట్నం ఆర్డిఓ ఎం. వాణీ స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో చేపట్టిన కేంద్ర ప్రభుత్వ 17 ప్రతిష్టాత్మక పథకాల కింద లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా పీఎంజేఏవై ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, పీఎం ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. జల జీవన్ మిషన్లో నూరు శాతం ఫలితాలు సాధించి ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసిన సౌత్ చిరువోలు సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యేశ్వర రావు,, జాతీయ జల క్రీడల్లో ,అథ్లెటిక్స్ లో ప్రతిభ చూపిన ఎన్ గాయత్రి ఎన్ భాను, రోహిత్ లను మంత్రి ఘనంగా సత్కరించారు.

పి ఎం ఎం.వి వై,, పి ఎం పోషణ అభియాన్, పిఎం కిసాన్ సమ్మాన్, పిఎంఏవై, పీఎం వుజ్వల పథకాల కింద లబ్ధి పొందిన ఏ. రమాదేవి, అద్దంకి రమ్య, మెండే అర్జునరావు, జేటి చిన వెంకటేశ్వరరావు, బొర్ర రాధిక తమకు ఆ పథకాలు ఏ విధంగా ఉపయోగపడ్డాయో వివరించారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రూపొందించిన 2024 క్యాలెండర్ను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకట రావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. సతీష్, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి సత్యనారాయణ, సర్పంచ్ వెన్నా షైనీ, పలువురు ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీముల్లా కవిత్వం

## దీపం రెక్క



ఓరిమి, ఓటమి
ఒక్కటి కాదు
కాలాన్ని నిందించకు
కువకువలాపిందని
పాలపిట్టను పరిహసించకు
అవసరాలు, అనివార్యాలను
మించిన గొప్ప అనుభవముందా?

అందరిముందూ, అన్నిసార్లూ
అన్నీ విప్పి చూపలేం
గుండె గర్భంలో
బుల్లి ఫిరంగిని పెంచుకుంటూ
కిటికీ మూయడం ఒక వ్యూహమే
ష్... గప్చుప్
వెన్నెల రాత్రుల పంచనామా
ఇప్పుడే మొదలయ్యింది
మరిన్ని నెలవంకల్ని కనే తీరాలి
నిజానికి పురుటి నొప్పులు
అందరికీ ఉంటాయి
మనుషుల్ని కొందరే కంటారు
విశ్వం చీకటిని చీల్చుకుంటూ
లంగరు వేయని నావలా
కిరణం ప్రయాణిస్తుంది
వీరుడికి వెనకడుగు వుంటుందా?
పిచ్చివాడా!

భయం, చావు వేర్వేరు కావు
పులుల గుంపులో చిక్కిన జింకలు
శవాల్లానే నటిస్తాయి
వీలు చూసి కొమ్ములూ విసుర్తాయి
పులి గాయపడిందో లేదో చెప్పు
పిండికొద్దీ రొట్టె
కసి కొద్దీ కవిత్వం
అలారం మోగుతోంది
నిస్పృహల దుప్పటి తీసి చూడు
ఉదయం జాడ లేదని
మళ్ళీ కునుకు తీయకు
మిణుకు మిణుకు మంటున్న
దీపం రెక్కలవిగో!
ఎవరి కోసమో
ఎదురు చూస్తున్నట్టున్నావ్
నీ వెంటే ప్రపంచం
ఇక పద..!

2bhk Apartments, attractive price in Mangalagiri area
Call 9440662699

## నేటి నుండి ఏపీలో ఎన్నికల కమిషన్ పర్యటన

**రాజధాని వార్తలు,** అమరావతి: నేటి నుంచి ఏపీలో సీఈసీ బృందం మూడు రోజుల పాటు పర్యటించనుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ రాత్రికి విజయవాడలో బస చేయనున్నారు. 9న రాజకీయ పార్టీలతో సీఈసీ బృందం సమావేశం కానుంది. అనంతరం ఓటర్ల జాబితాలో తప్పిదాలు, ఫిర్యాదులపై సీఈసీ సమీక్ష చేయనుంది. 10న ఎన్నికల సన్నద్ధతపై ఏపీ సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీలో ఓట్ల గల్లంతు, జాబితాలో అవకతవకలపై సీఇసికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫిర్యాదు చేయనున్నారు.

BUY / SELL
CAPITAL
AMARAVATI
PLOTS
9440662699

# ఎమ్మెల్సీలు సదస్సు...

- జనవరి 31న పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు
- రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు
- శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తెలిపారు.





**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా): శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.







■ రెండుసార్లు ఎంపీగా గెలిపించిన టీడీపీని, రాజకీయంగా పైకి తీసుకొచ్చిన చంద్రబాబుని కాదని దుర్మార్గుడి పంచన చేరి దుర్భాషలాడతావా?

■ తన ట్రావెల్స్ వ్యాపారం నానీ వదులుకోవడానికి కారణం నష్టాలు రావడం వల్లే. ఆ నష్టాలు భర్తీ చేసుకోవడానికే ఆస్తులు అమ్ముకున్నాడు

■ చంద్రబాబు పడుతున్న కష్టం చూసి తామంతా పార్టీకోసం మౌనంగా అవమానాలు భరిస్తే, నానీ మాత్రం ప్రోటోకాల్ పిచ్చితో ఇష్టానుసారం ప్రవర్తించాడు.

■ లోకేశ్ పాదయాత్రలో యువతలో చైతన్యం వచ్చి నేడు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ సభలకు యువత కదిలివస్తుంటే నానీకి కనిపించడం లేదా?

■ ఓడిపోయినా దెబ్బతిన్న బెబ్బులిలా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలోనే తిరిగి, చివరకు కరకట్ట కమల్ హాసన్ ఓటమిభయంతో రాజీనామా చేసేలా చేశాడు

■ నిన్నటివరకు దుర్మార్గుడిలా కనిపించిన జగన్ రెడ్డి.. ఇప్పుడు నానీకి సన్మార్గుడు అయ్యాడా?

■ దుర్మార్గుడితో ఉండాలనుకుంటే అది నానీ ఇష్టం.. కానీ అమరావతి రైతుల్ని, అమ్మలాంటి పార్టీని కించపరచడం ఏమిటి?

■ జగన్ రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం చంద్రబాబుని, లోకేశ్ ని దుర్భాషలాడటం ఏమిటి?

■ 2019 ఎన్నికల్లో నానీ గెలుపుకోసం విజయవాడ పార్లమెంట్ పరిధిలోని టీడీపీ అభ్యర్థులు, పార్టీ డబ్బు ఖర్చుపెట్టింది తప్ప, నానీ రూపాయి పెట్టలేదు.

■ టీడీపీ కార్యకర్తల స్వేదం.. రెక్కల కష్టం వల్లే నాకైనా..నానీ కైనా పదవులు దక్కాయి.

■ నానీ గానీ, నేనుగానీ మా చర్మం వలిచి చెప్పులు కుట్టించి టీడీపీకి ఇచ్చినా ఆ రుణం తీరదు.

■ పదవిలో ఉన్నానన్న అహంకారంతో నానీ మాట్లాడినా, చంద్రబాబుపై గౌరవంతో, పార్టీకోసం సర్దుకుపోయాం.

■ విజయవాడ నగరాభివృద్ధి, ఉమ్మడి కృష్ణాజిల్లా అభివృద్ధికోసం టీడీపీ హయాంలో చంద్రబాబు వందలకోట్లు కేటాయించారు.

■ 2019 నుంచి ఇప్పటివరకు నానీ విజయవాడ అభివృద్ధికోసం జగన్ రెడ్డితో మాట్లాడి ఒక్కరూపాయి కూడా ఎందుకు తీసుకురాలేదు?

■ టీడీపీప్రభుత్వంలో ప్రారంభించిన అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనుల్ని జగన్ రెడ్డి హయాంలో ఎందుకు పూర్తిచేయించలేకపోయాడు?

# ఎంపీ పదవికోసం ఇంతగా దిగజారాలా నానీ?

**మంగళగిరి:** కేశినేనినాని వ్యాఖ్యలు ఆయన అవకాశవాద రాజకీయాలు, దిగజారుడుతనానికి ప్రతీకలని, విజయవాడ లోక్ సభ సభ్యుడిగా గెలిపిస్తేనే చంద్రబాబునాయుడు, లోకేశ్ లు ఆయనకు బంగారమా అని, కేవలం తనకు సీటు రాదన్న అభద్రతా భావంతోనే నాని పార్టీ మార్చాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

“ ప్రజలిచ్చిన అధికారంతో ల్యాండ్..శాండ్.. వైన్.. మైన్.. సెంటు పట్టాలు, ఇతర కుంభకోణాల్లో రూ. 2.50లక్షల కోట్లు దోపిడీచేసిన ఒక అవినీతిపరుడి పక్కన చేరిన కేశినేని నాని... చంద్రబాబునాయుడు, లోకేశ్ లపై విమర్శలు చేయడం సిగ్గుచేటు.ఎంపీ పదవి కోసం ఇంతగా దిగజారాలా అని నానీని ప్రశ్నిస్తున్నా. నిన్నటి వరకు ఆహా..ఓహో అన్న నోటికి ఇప్పుడు మేం చెడ్డవాళ్లమైపోయామా? ఎంతమంది టీడీపీ కార్యకర్తల రెక్కల కష్టంతో తాను రెండుసార్లు ఎంపీగా గెలిచాడో నాని మర్చిపోయినా... మా పార్టీ మర్చిపోలేదు. గతంలో ప్రజారాజ్యం పార్టీని ఏ విధంగా నాని విమర్శించాడో తెలుసు. చంద్రబాబు గతంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు నానీ ఆయన్ని కలిశారు. అప్పుడు ఆయన నానీకి విజయవాడ ఎంపీగా అవకాశమిచ్చారు.

విజయవాడ మరియు ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి చంద్రబాబు వందలకోట్లు కేటాయించారు టీడీపీప్రభుత్వంలో ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఆగిపోతే ఏనాడైనా నానీ, ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడాడా? నానీకి ప్రోటో కాల్ పిచ్చి తప్ప.. విజయవాడ అభివృద్ధి పట్టదు

టీడీపీ ప్రభుత్వంలో విజయవాడ నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. కృష్ణా జిల్లా టీడీపీ నాయకత్వం సామూహికంగా విజయవాడ నగరాభివృద్ధికి కృషి చేసింది. జిల్లా అభివృద్ధికి పాటుపడింది. పుష్కరాల సమయంలో వందలకోట్లతో కృష్ణానది వెంబడి ఘాట్ లు నిర్మించి, రోడ్లు వేసింది టీడీపీప్రభుత్వం కాదా? టీడీపీప్రభుత్వంలో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఎస్సీల అభివృద్ధికి, ఎస్టీలు.. బీసీలు..మైనారిటీల అభివృద్ధికి ఎన్నికోట్లు ఖర్చుపెట్టారో నానీకి తెలుసా ? కేంద్రమంత్రి గడ్కరీతో మాట్లాడి కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మించింది చంద్రబాబు కాదా? గన్నవరం విమానాశ్రయ అభివృద్ధికి నాడు కేంద్రమంత్రిగా ఉన్న అశోక్ గజపతి రాజు చొరవతీసుకుంది నిజం కాదా? విజయవాడ నగరంతోపాటు, చుట్టు పక్కల పచ్చదనం-పరిశుభ్రత కోసం టీడీపీప్రభుత్వం ఎన్ని నిధులు ఖర్చు చేసిందో నానీకి తెలియదా? 2019 నుంచి ఇప్పటివరకు నానీ ఎప్పుడైనా విజయవాడ నగరాభివృద్ధికి నిధులు ఎందుకు ఇవ్వరని జగన్మోహన్ రెడ్డిని నిల దీశాడా? టీడీపీప్రభుత్వంలో ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఆగిపోతే ఏనాడైనా నానీ, ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడాడా? ప్రోటోకాల్ పేరుతో నానీ టీడీపీ నాయకులపై పడి ఏడవడం తప్ప, ఎప్పుడూ విజయవాడ అభివృద్ధి కోసం అధికారపార్టీతో మాట్లాడిందే లేదు. ఎంపీ టికెట్ కోసం నేడు విజయవాడలో.. ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నానీ చెప్పడం దిగజారుడుతనం కాక మరేమిటి? జగన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటానికి ఇంతగా దిగజారాలా అని నానీని ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబు తన ఆలోచనల్ని అమలుచేయడంకోసం, అభివృద్ధి చేయడంకోసం తనకు నచ్చిన నాయకులతో ఆ పనులు చేయిస్తాడు. దానికే ఇతరులపై పడి నానీ ఏడిస్తే ఎలా?

## దేశంలోని అతికొద్ది మంది రాజకీయ నాయకుల్లో చంద్రబాబు ఒకడని పొగిడిన నానీకి, నేడు అదే చంద్రబాబు మోసగాడు అయ్యాడా?

“దేశంలో నిజాయితీ ఉన్న అతికొద్ది మంది నాయకుల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఒకరు” అని కేశినేని నాని సెప్టెంబర్-8, 2023న అన్నారు. అదే చంద్రబాబు ఇప్పుడు పచ్చిమోసగాడు అయ్యాడా? అప్పటికీ ఇప్పటికీ ఇంతగా దిగజారాలా నానీ? ఇంతలో ఏమైందో సమాధానం చెప్పు.

## వ్యాపారంలో నష్టాలొచ్చి.. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికే నానీ తన ట్రావెల్స్ వ్యాపారం వదులుకున్నాడు తప్ప.. చంద్రబాబు చెప్పాడని కాదు

రవాణాశాఖ అధికారులతో గతంలో విజయవాడలో గొడవ జరిగినప్పుడు తన బస్సులు సీజ్ చేయబడి.. వ్యాపారంలో నష్టాలొచ్చి... ఆ నష్టాల నుంచి బయటపడేందుకు తనకు తాను వ్యాపారం వదులుకున్న నానీ, నేడు తన చర్యల్ని టీడీపీకి ఆపాదించడం...చంద్రబాబు చెబితేనే చేశానని చెప్పడం సరైందే నా? టీడీపీ నాయకులు తనను తిట్టారని, చంద్రబాబు తిట్టించారని చెప్పడం సరైందేనా? గతకొన్ని సంవత్సరాలుగా నానీ టీడీపీలో ఉంటూ సొంతపార్టీ నాయకుల్ని నోటికొచ్చినట్టు తిట్టింది నిజం కాదా? అన్నింటికంటే ముఖ్యంగా చంద్రబాబునాయుడు జైలు నుంచి వచ్చాక కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన సందర్భంలో, అహంకారంతో నానీ మాట్లాడిన మాటలకు సాక్షాత్తూ ఆ తల్లి కనకదుర్గమ్మే నేడు ఆయన పతనానికి దారిచూపింది. దుర్గమ్మ సన్నిధిలో నానీ దుర్భాషలాడాడు.

దెబ్బతిన్న బెబ్బులిలా ఓడిపోయిన చోటే గెలవాలన్న పట్టుదలతో లోకేశ్ పనిచేశాడు కాబట్టే, కరకట్ట కమల్ హాసన్ వైసీపీకి రాజీనామా చేసి, నియోజకవర్గం వదిలి పారిపోయాడు

యువగళం పాదయాత్రతో లోకేశ్ యువతలో చైతన్యం తీసుకురావడమే గాకుం డా, తాడేపల్లి ప్యాలెస్ లోని వారి వెన్నులో వణుకు పుట్టించాడు. రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన లోకేశ్ అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందారు. యువగళం ప్రజాగళమై.. ప్రభంజనమై పెద్దఎత్తున యువతను చైతన్య పరిచారు. నేడు చంద్రబాబు ‘రా..కదలిరా’ సభలకు యువత కేరింతలు కొడుతోం ది అంటే కారణం లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రే. విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అలాంటి చోట గెలిచిన నానీ, తన అహంకారంతో ఓడిపోయిన వారిని తిట్టినంత మాత్రాన మాకేమీ కాదు. కానీ తన అహంకారమే తనకు తీరని నష్టం చేకూరుస్తుందని నానీ గ్రహిస్తే మంచిది. తన వ్యాఖ్యలతో నానీ ఎంతోమంది టీడీపీ నాయకులు, కార్యకర్తల్ని అవమానించినా, రాష్ట్రంకోసం.. పార్టీ కోసం .. చంద్రబాబునాయుడిపై గౌరవంతో అవన్నీ భరిస్తున్నా రని నానీ తెలుసుకోవాలి. లోకేశ్ మంగళగిరిలో ఓడిపోయినా ఛాలెంజ్ గా తీసుకొ ని మరలా అక్కడే గెలవాలనే పట్టుదలతో దెబ్బతిన్న బెబ్బులిలా ప్రజల్లోనే తిరుగుతూ నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటగా మార్చాడు. చేసేదిలేక, ఓటమి భయంతోనే కరకట్ట కమల్ హాసన్ వైసీపీకి రాజీనామాచేసి వెళ్లి పోయాడు.

## వైసీపీ గూండాలు చంద్రబాబు ఇంటిపై.. టీడీపీ కార్యాలయంపై దాడిచేసినప్పుడు నానీ ఎక్కడున్నాడు? టీడీపీ పండుగైన మహానాడు జరిగేటప్పుడే ఢిల్లీ ఎందుకు వెళ్లాడు?

వైసీపీ గూండాలు గతంలో చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చినప్పుడు, మంగళగిరి పార్టీ కార్యాలయంపై దాడి చేసినప్పుడు నానీ బయటకు రాలేదు. మాట మాత్రంగా కూడా స్పందించలేదు. ఒంగోలు మహానాడుకి లక్షలాదిగా పార్టీ కార్యకర్తలు తరలివస్తే, నానీఢిల్లీ వెళ్లిపోయాడు. రాజమహేంద్రవరంలో మహానాడు జరిగినప్పుడు కూడా ఢిల్లీలో కూర్చున్నాడు. ఈనాడు ఎంపీ హోదా లో నానీ అనుభవిస్తున్న ప్రొటోకాల్, ఇతర భోగాలన్నీ టీడీపీ కార్యకర్తల శ్వేదం వల్ల వచ్చినవేనని నానీ గుర్తించాలి. నేను నాలుగుసార్లు గెలిచినా అది కార్యకర్తల వల్లే. చంద్రబాబు ఇచ్చిన బీఫామ్, ఆయన నాయకత్వం వల్లే మనం నాయ కులం అయ్యాం. మన చర్మం వలిచి చెప్పులు కుట్టించి ఇచ్చినా, తెలుగుదేశం పార్టీ రుణం తీర్చుకోలేము. చంద్రబాబు నాకు 5 సార్లు అవకాశమిస్తే, నానీకి 2 సార్లు అవకాశమిచ్చారు. గెలిచానన్న అహంకారంతో అలాంటి వారిని దుర్భాష లాడితే ఎలా నానీ?

## కొబ్బరి చిప్పల మంత్రి..అవినీతిపరుడని చెప్పిన నానీ, నేడు అదే వ్యక్తి కారులో తాడేపల్లి కొంపకు వెళ్లాడు

2019లో జరిగిన ఎన్నికల్లో నానీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులతో లాలూచీ పడి, టీడీపీకి అన్యాయం చేశాడు. నందిగామలో వసూల్ బ్రదర్స్, వెయ్యికోట్లు దోపిడీచేసిన వసంత కృష్ణప్రసాద్ నానీకి మంచివాళ్లా? వన్ టౌన్ లో కొబ్బరి చిప్పల మంత్రి అవినీతిపరుడని చెప్పిన నానీ, నేడు అదే వ్యక్తి కారులో తాడేపల్లి కొంపకు పోయి, బయటకు వచ్చి చిలుకపలుకులు పలికాడు. అమరావతి ఉద్యమంలో దాదాపు 200 మంది చనిపోయారు. రాజధాని రైతులపై 2వేలకు పైగా అక్రమ కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. రైతులకు కౌలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నా డు. అలాంటి దుర్మార్గుడు నానీకి సన్మార్గుడు అయ్యాడా? టీడీపీ ప్రభుత్వంలో విజయవాడ సహా అమరావతి వైభవం ఎలా ఉ ంది.. ఇప్పుడెలా ఉంది నానీ?

## జగన్మోహన్ రెడ్డి పాలనలో నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు నానీకి కనిపించడంలేదా?

నానీకి జగన్మోహన్ రెడ్డి పాలనలో కనిపించిన గొప్పతనం ఏమిటి? జీతాలు పెంచమని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రోడ్డెక్కిన అంగన్ వాడీ సిబ్బంది నానీకి కనిపించలేదు. పోలీసులతో దెబ్బలు తిన్న సర్వశిక్షా అభియాన్ సిబ్బంది కనిపించలేదు. జీతాలు అందడంలేదు మొర్రో అంటున్న 108-104 అంబులెన్సుల సిబ్బంది కనిపించడంలేదు. జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పడుతున్న నరకయాతన కనిపించలేదు. వైసీపీ బీ ఫామ్ మాత్రమే నానీకి కనిపించింది.

## తిరువూరు టీడీపీ ఇన్ ఛార్జ్ ను తిట్టి.... అక్కడి నాయకులు, కార్యకర్తలు జైళ్ల పాలు అయ్యేలా చేసింది నానీ అహంకారం కాదా?

తిరువూరు టీడీపీ ఇన్ ఛార్జ్ శావల దేవదత్ ను నానీ తిట్టిన తిట్లు... ఆయనపై నానీ తన మనుషులతో చేయించిన దాడి.... వేయించిన కుర్చీలు అన్నీ గుర్తు న్నాయి. ఎస్సీ నాయకుడు అని కూడా చూడకుండా నానీ దేవదత్ పై ప్రవర్తించిన తీరు ఎవరూ హర్షించరు. నానీ అహంకారంతో చేసిన చర్యలవల్ల 34 మంది టీడీపీ కార్యకర్త లు నేటికీ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. 10 మంది టీడీపీ కార్యకర్తలు నూజివీడు జైల్లో ఉన్నారు. ఇదేనా నానీ..నీకు అండగా నిలిచిన టీడీపీ కార్యకర్తల పట్ల నీకున్న గౌరవం? బూతుల మంత్రిగా పేరు పొందిన కొడాలినానీ, పోలీస్ కమిషనర్ తో మాట్లాడి, తనవెంట ఉండే కొద్ది మంది నాయకుల పేర్లు కేసుల్లో లేకుండా తీయించిన నానీ, మిగతా నాయకులు, కార్య కర్తలపై ఎందుకు కేసులు పెట్టించాడు? నానీ చేసిన పనికి నేటికీ టీడీపీ కుటుం బాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. జైల్లో ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల్ని నానీ ఎందుకు పరామర్శించలేదు? చంద్రబాబుపడుతున్న కష్టం చూసి, ఆయనకు, రాష్ట్రానికి అండగా నిలవాల్సిన సమయంలో నానీ ఇలా చేయడం సరికాదు. చంద్రబాబుని, ఆయన కుటుంబసభ్యుల్ని దారుణంగా తిట్టిస్తున్నవ్యక్తి పంచనచేరి, తనస్వార్థం చూసుకున్న నానీకి ప్రజలే తగిన బుద్ధిచెబుతారు.

## అమరావతిని నాశనంచేసి, భూములిచ్చిన రైతుల్ని వేధించిన జగన్ రెడ్డి .. నానీకి మంచివాడా?

టీడీపీ-జనసేన ప్రభుత్వం గెలవడం... అమరావతి నిర్మాణం పూర్తి కావడం తథ్యం. అమరావతి నగరం ఇటు విజయవాడ..అటు గుంటూరు నగరాల్లో కలిసిపోయి దేశంలోనే గొప్ప మహానగరంగా నిలవడాన్ని నానీ కూడా చూస్తాడు. ప్రజారాజధాని అమరావతిని నాశనంచేసి, రాజధాని రైతుల్ని రోడ్లపాలు చేసి, వారిపై తప్పుడు కేసులు పెట్టి హింసించిన జగన్ రెడ్డి, నానీకి మంచివాడు కావడం నిజంగా బాధాకరం. ఎన్నికలలో గెలుపోటములు సహజం. గెలుపువల్ల వచ్చిన అహం కారం బలుపుతో నోటికి అడ్డూఅదుపు లేకుండా మాట్లాడటం నానీకి మంచిది కాదు. నిజంగా నానీ చెప్పాలనుకుంటే తాను విజయవాడకు చేసింది ఏమైనా ఉంటే చెప్పుకోవాలి. కానీ ఇలా బరితెగించి మాట్లాడితే చూస్తూ ఊరుకోం. టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ఒక్కరు కూడా నానీ వెంట వెళ్లరు.” అని దేవినేని ఉమా తేల్చిచెప్పారు.

rajadhanivartalu.com
9440662699

Post your classfieds on rajadhanivartalu.com/classfieds 9440662699

BUY / SELL CAPITAL AMARAVATI LPS PLOTS 9440662699












